విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 15 నవంబర్ 2025

# ఘనంగా మండల ,క్లస్టర్ ,యూనిట్ గ్రామ ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం

మడకశిర, నవంబర్ 14 (అనంత ప్రభ)

మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మండల ,క్లస్టర్ ,యూనిట్ గ్రామ ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం. లో పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ తిప్పేస్వామి గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినాయకత్వమని నిర్ణయాధినేతలు కార్యకర్తలేనని కార్యకర్తలకు సంక్షేమం కోసం వాళ్ళ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. పదవులు తీసుకొన్న నాయకులు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ బలోపేతం అయ్యేవిధంగా పార్టీ కార్యకర్తలు నాయకులను సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు, పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని పదవులు వస్తా ఉంటాయి పోతా ఉంటాయి కార్యకర్త అనేవాళ్ళు శాశ్వతమని అలాంటప్పుడు ప్రతి నాయకులు కార్యకర్తలకు గుర్తించి సమన్వయం చేసుకొని గ్రామాలలో వర్గ పోరు లేకుండా ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు మద్దతుగా ఉండే విధంగా పార్టీ నాయకులు పని చేయాలన్నారు, రాష్ట్రంలో వేరే నియోజకవర్గాలతో పోలిస్తే మడకశిర నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మడకశిర పట్టణంలో ఐదు సంవత్సరాలలో ప్రమాదంగా ఉన్న గుంతలను పూడ్చి అంబేద్కర్ సర్కిల్ దగ్గర కల్వర్టును ఏర్పాటు చేసి నూతనంగా కొత్త రోడ్లను వేయడం జరుగుతా ఉంది, కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులతో కూడిన డిఫెన్స్ పరిశ్రమను మడకశిరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు యువ నాయకులు లోకేష్ బాబు గారు పవన్ కళ్యాణ్ గారు మంజూరు చేయడం జరిగింది, మరియు సోలార్ హబ్, రైతుల చిరకాల వాంఛ కరువు ప్రాంతం శాశ్వతంగా ఉన్న సాగినీటి సమస్యను తీర్చాలని దృఢ సంకల్పంతో హంద్రీనీవా కృష్ణ జలాలు తీసుకురావడం జరుగుతోంది, గత ఐదు సంవత్సరాల లో హంద్రీనీవా కాలువలో ఒక తట్టెడు మట్టి కూడా తీయలేకపోయారు వైసీపీ నాయకులు, అదేవిధంగా రాష్ట్రంలో మడకశిర ప్రాంతంలో ఒక్క రైతులు అధికంగా ఉండడంతో మడకశిర ప్రాంతానికి ఒక్క మార్కెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతోంది, జిల్లా కేంద్రానికి సుదూరంగా ఉన్న మడకశిర ప్రాంతం గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన నాయకులు రెవెన్యూ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న భూ సమస్య పట్ల ప్రజలు అనేక ఇబ్బందులతో ఆర్డీవో కార్యాలయానికి తిరుగలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న శాశ్వత పరిష్కారమైనటువంటి ఆర్డిఓ కార్యాలయాన్ని తీసుకోరాకుండా ఉంటే, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి విన్నవించగా రాష్ట్రంలో రెండు ఆర్డీవో కార్యాలయాలు మంజూరు అయితే అందులో మడకశిర కూడా ఒకటి ఉందని ప్రజల పట్ల చిత్తశుద్ధి గా ఉండి ప్రజలకు పనిచేయాలన్నారు. ఒక



సంవత్సరం లోపల మడకశిరకు రైల్వే స్టేషన్ పనులు పూర్తి అయి రైళ్లు రాబోతున్నాయి, జీవనోపాధి కోసం బెంగళూరుకు పోతున్న వలస కార్మికులకు ఇక్కడి నుంచే రైళ్లలో రాకపోకలు నిర్వహించవచ్చు, నేషనల్ హైవే పుట్టపర్తి నుంచి హిరియురు వరకు మరియు కొడికొండ చెక్ పోస్ట్ నుంచి శిరా వరకు నాలుగు వరుసల నేషనల్ హైవే మంజూరు కావడం జరిగింది, గత వైసిపి మాజీ ఎమ్మెల్యే ధన దాహం వల్ల మడకశిర ప్రాంతంలో ఏర్పాటు కానున్న గార్మెంట్స్ యాజమాన్యం ప్రారంభించకుండా అర్ధాంతరంగా నిలిపివేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బెంగళూరుకు వెళ్లి గార్మెంట్స్ యాజమాన్యంతో చర్చించి తిరిగి మడకశిరకు రప్పించి స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. కలియుగ దైవమైనటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సేవ చేసుకుని దర్శన భాగ్యం కల్పిస్తే గతంలో వైసిపి నాయకులు టీటీడీ లెటర్లను అమ్ముకోవడం వైసీపీ పార్టీకి ఆదాయ వనరుగా తిరుమలను చేసుకున్నారు గర్భగుడిలో దేవుడు ముందు ప్రమాణం చేసినటువంటి వీరు తిరుపతి ప్రసాదం కల్తీ చేయడం , ఆవు మేత సరిగా తినలేకపోయినందున నెయ్యి కల్తీ అయిందని జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం ఏది చెప్పిన ప్రజలు నమ్ముతారని జగన్మోహన్ రెడ్డి ప్రచారం చేయించడం వంటివి ఎక్కడికక్కడ నాయకులు తిప్పి కొట్టాలన్నారు ,అభివృద్ధి కార్యక్రమాలు వాటితో పాటు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కూటమి ప్రభుత్వంలో కొనసాగుతుంటే పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఆయా గ్రామాలలో ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ వైపు నిలిచే విధంగా గ్రామాలలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజనప్ప,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర ఒక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు కన్వీనర్లు జడ్పిటిసి సభ్యులు సింగల్ విండో అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## కలిసికట్టుగా స్థానిక సంస్థల్లో విజయభేరి మోగిద్దాం



రాయదుర్గం, నవంబర్ 14 (అనంత ప్రభ)

కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. రాయదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి మద్దానేశ్వర స్వామి ఆలయం వరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక మద్దానేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కొత్తగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, కో యూనిట్ ఇంఛార్జిలు, బి.ఎల్.ఎలు , కో బి.ఎల్.ఎలు మరియు గ్రామ, వార్డు కమిటీ సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్యకర్తల కష్టం పైనే తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో గొప్ప విజయాలు సాధిస్తూ వస్తుందన్నారు పార్టీకి వాళ్లే అధినేతలని, ఎవరికి ఏకష్టం వచ్చినా అన్ని విధాల ఆదుకోవడానికి పార్టీ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ కార్యకర్తకు ఏ అవసరం వచ్చిన మీ పరిధిలో వాటిని నెరవేర్చాలన్నారు. తమ వద్దకు వచ్చే ప్రతి కార్యకర్త సమస్యను ఓపిగ్గా వింటూ, తగిన పరిష్కారం సూచించాలన్నారు. ఒకవేళ మీ వల్ల పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు చక్కటి అనుసంధానకర్తలుగా పని చేయగలిగితే రాబోయే రోజుల్లో పార్టీకి ఎదురు ఉండదన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులు ప్రతి స్థానంలో భారీ మెజారిటీతో గెలిపించడానికి కొత్త సారథులు ఇప్పటి నుండే కార్యోన్ముఖులు కావాలన్నారు. ఆ బాధ్యతను ప్రతి ఒక్కరు తమ భుజస్కందాలపై వేసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలు ఓవైపు వెంటాడుతున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమల్లో దూసుకుపోతుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, మంత్రి లోకేష్ బాబుల కష్టంతో రాష్ట్రం అభివృద్ధి వైపు శరవేగంగా దూసుకుపోతుందన్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ బహుళ జాతి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి విరివిగా ముందుకు వస్తున్నాయన్నారు. రూ.9.80 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయన్నారు. వీటి ప్రారంభంతో రాష్ట్రం దశ, దిశ ఎక్కడికో పోతుందన్నారు. గడచిన 17 నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని అనునిత్యం ప్రజల్లోకి తీసుకు వెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల్లో ముఖ్యంగా పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, శ్రీ శక్తి తదితర వాటిని ప్రజలకు అనునిత్యం వివరిస్తూ ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ పటిష్టత కోసం మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు. రాయదుర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లాలన్న తన సంకల్పానికి మీ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే కాలవ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకట శివ యాదవ్, నూతన మండల పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, వన్నా రెడ్డి, మోహన్ రెడ్డి, కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, పసుపులేటి నాగరాజు, క్లస్టరుల పురుషోత్తం, ఇనాయత్, తలారి గంగాధర్, కురుబ హనుమంతు బి టి పి చిన్న కృష్ణ గుమ్మగట్ట మండల ఐటీడీపీ అధ్యక్షుడురవిచంద్ర తదితరులు పాల్గొన్నారు

## ప్రజాగళాన్ని అణిచేస్తామంటే సహించం

- ఎట్టి పరిస్థితుల్లోనూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కానివ్వం
- అధికార పార్టీకి దాసోహమైన పోలీసులకు బుద్ధి చెబుతాం
- ప్రభుత్వం దిగొచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ)

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం దిగొచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాగళాన్ని అణచివేస్తామంటే సహించేది లేదని, బంతిని ఎంత గట్టిగా కొడితే అంతే గట్టిగా తిరిగొస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎ.నారాయణపురం పంచాయతీ తపోవనం సర్కిల్‌లో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలతో కలిసి శిబిరంలో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ జగన్ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి 7 కాలేజీలు పూర్తి చేసినట్లు చెప్పారు. మిగిలిన 10 కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల



సేకరణ విజయవంతంగా కొనసాగుతోందన్నారు. రెండు రోజుల క్రితం వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ సక్సెస్ అయ్యిందని తెలిపారు. ఈనెల 12వ తేదీన అనంతపురంలో నిర్వహించిన నిరసన ర్యాలీకి పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు తరలివచ్చారన్నారు. మరుసటి రోజే ర్యాలీలో పాల్గొన్న వారి ఫొటోలు పెట్టుకుని యువకులను పోలీస్‌స్టేషన్లకు పిలిపించి రౌడీషీట్ తెరుస్తాం అంటూ బెదిరించి బెండోవర్ కోసం సంతకాలు చేయించుకోవడం దురదృష్టకరమన్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజాగళాన్ని అణగదొక్కాలని చూస్తే సహించేది లేదన్నారు. అప్రజాస్వామ్య పద్ధతిలో అధికార పార్టీకి దాసోహమైన పోలీసులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అక్రమ నిర్బాంధాలు చేస్తే ప్రజలతో పోలీస్‌స్టేషన్లను నింపుతామని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం దిగి వచ్చే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు

## బాలల దినోత్సవ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న జిల్లా జడ్జి

అనంత, నవంబర్ 14 (అనంత ప్రభ)

అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు ఆదేశాలతో 14-11-2025 వ తేది శుక్రవారం రోజున అనంతపురము లో శారద మునిసిపల్ బాలకిల ఉన్నత పాటశాల బాలల దినోత్సవము పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడమ జరిగింది.

ఈ కార్యక్రమానికి మద్యవర్తిత్వం న్యాయవాది హరికృష్ణ మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్సు లీగల్ ఎయిడ్ కౌన్సెల్ న్యాయవాదులు మహేష్ ,అనుష, ముఖ్య అతిదులుగా పాల్గోన్నారు. ఈ కార్యక్రమాములో కార్మికులు కు జాబు కార్డు మరియు వారి కున్న హక్కులు గురుంచి మరియు చట్టాలు వివరించారు. మహిళలకు వన్ స్టాప్ యొక్క సేవలు గురుంచి వివరించారు. ఉచిత న్యాయ సేవలు, ఉచిత



న్యాయ సలహాలు, జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ సేవలు, మరియు 15100 హెల్ప్ లైన్ గురుంచి జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ , అనంతపురము కార్యదర్శి ఎన్.రాజశేఖర్ వివరించారు. శారద మునిసిపల్ బాలకిల ఉన్నత పాటశాల విద్యార్థులకు న్యాయ సేవ దినోత్సవము వ్యాస రచన పోటీలు నిర్వహించి మెదటి , రెండవ మరియు మూడవ గెలిచిన విద్యార్థులకు . ఈ కార్యక్రమాములో బహామతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీచర్స్, విద్యార్థులు, పాల్గొన్నారు

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదిత చట్టం పగడ్బందీగా అమలు చేయాలి
## డా. ఈ బి దేవి . డి యం ఎచ్ ఓ.

అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ)

ఈరోజు అనంతపురం జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నివారణ చట్టంపై జిల్లాలో పనిచేస్తున్న ఆరోగ్య విద్య బోధన సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది,

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నివారణ చట్టం,రిజిస్ట్రేషన్ అయినటువంటి స్కానింగ్ సెంటర్లను ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు నియమించబడ్డ వైద్యాధికారులు సహాయ సూపర్వైసింగ్ కింద డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు నియమించడం జరిగినదని

ఈ సందర్భంగా డాక్టర్ ఇ బి దేవి మాట్లాడుతూ ఇచ్చిన స్కానింగ్ సెంటర్స్ ని చెక్లిస్ట్ ప్రకారంగా స్కానింగ్ సెంటర్లను సందర్శించి లోపాలను గుర్తించి నిర్వహణ విధానాలను నమోదు చేసి తగిన చెక్ లిస్టులను కార్యాలయం లో అందించాలని ఆదేశించారు

అలాగే బాల్య వివాహాలు టీనేజ్ ప్రెగ్నెన్సీలను గుర్తించి వాటి యొక్క అనర్థాలను కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా తెలియజేయాలని

గ్రామస్థాయి మరియు పట్టణ స్థాయిలో ఏఎన్ఎం,



ఆశాలు, అంగన్వాడి వర్కర్స్, ఎమ్మెల్ హెచ్పి లు కలసి గృహ దర్శనములు చేసేటప్పుడు బాల్య వివాహాలు మరియు యుక్త వయసు గర్భవతులు,

మరియు మహిళా సాధారికత మహిళల యొక్క అభివృద్ధి మహిళల యొక్క హక్కుల చట్టాలు బేటి బచావో బేటి పడావో బాలిక విద్య గురించి ఫోక్సో చట్టం, పిసి పి అండి టి యాక్ట్ చట్టం పై అవగాహన కల్పించాలని తెలిపారు,

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ జయలక్ష్మి , డాక్టర్ విష్ణుమూర్తి, డెమో నాగరాజు, హెచ్ ఈఈ ఓ త్యాగరాజు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, గంగాధర్, వేణు, విజయ్, వెంకటేష్, కిరణ్, లీగల్ కన్సలెంట్, ఆషారాణి, మరియు హాజరు కావడం జరిగినది

## కురుగుంట గురుకుల పాఠశాలలో బాల్య వివాహ రహిత పోస్టర్లు ఆవిష్కరణ

అనంత రూరల్, నవంబర్ 14 (అనంత ప్రభ)

అనంతపురం రూరల్ రాప్తాడు మండలం కురుగుంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు శుక్రవారం రోజున ఐసిడిఎస్ మరియు రెడ్స్ ఎన్జీవో సంస్థ వారు చైల్డ్ రైట్స్ వారోత్సవాలను నిర్వహించారు. అనంతరం బాల్య వివాహ రహిత పోస్టర్లు విడుదల చేసిన అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ అరికట్టడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థినిలకు పూర్తి అవగాహన కల్పించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండాకే పెళ్లి చేయాలని అంతకంటే తక్కువ వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక శరీరిక మానసిక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. బల్య వివాహాల వలన పిల్లల చదువు తో పాటు కెరీర్ పాడై భవిష్యత్ అంధకారం అవుతుందనని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోలేరని ,టీనేజ్ ప్రెగ్నెన్సీ లకు కారణవవుతుంది తెలిపారు.

టీనేజ్ ప్రెగ్నెన్సీ వలన తల్లిపిల్లలలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, శారీరిక మానసిక సమస్యలకు కారణమవుతాయని అన్నారు. మానసిక ఒత్తిడి, శారీరిక అనారోగ్యంతో పాటు తొందరగా వృధ్యాపం మీదపడడం పిల్లలలో




తక్కువ బరువుకల పిల్లలు పుట్టడం, నెలలు నిండని పిల్లలు పుట్టడం పుట్టాక అనారోగ్య సమస్యలతో మరణించడం జరుగుతుందని వివరించారారు.

కావున పిల్లలు పెళ్లికి తొందర పడకుండా చదువుపై దృష్టి సారించాలని ,ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 1098 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ అరుణకుమారి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి, భానుజ ఏ సి ఎల్ లావణ్య, ఐసిడిఎస్ సిబంది, మరియు రెడ్స్ టీమ్ కౌన్సిలర్ అనిత, హెచ్ఎం సునిత మరియు సిబ్బంది, పాల్గొన్నారు

## తాడిపత్రిలో ఏకగ్రీవమైన ఎన్ జి ఓ అసోసియేషన్ ఎన్నికలు



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ)
తాడిపత్రి ఎన్‌జిఓ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం స్థానిక కమిటీ ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. తాడిపత్రి తాలూకా మేజర్ ఎన్జీవో బాడీని ఎన్నుకునే ఈ ఎన్నికల నిమిత్తం అనంతపురం జిల్లా ఎన్జీవో శాఖ నుండి ఎలక్షన్ ఆఫీసర్లుగా మహేశ్వర్ రెడ్డి, వెంకటేష్ బాబు మరియు అబ్జర్వర్‌గా ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు నిర్వహించారు. తాలూకా బాడీకి చెందిన 15 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా చిగురుపాటి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వాసు మూర్తి యాదవ్, సెక్రటరీగా లక్ష్మీదేవి, కోషాధికారిగా కే. సురేష్‌బాబు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, జిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్ జమ్మిలా బేగం తదితరులు ఈ ఎన్జీవో ఎన్నికల్లో పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో తాడిపత్రి మహిళా విభాగం కొత్త కమిటీని కూడా ఎన్నుకున్నారు. సువర్ణను మహిళా విభాగం చైర్మన్‌గా, వై.ఆర్. శ్రీవాణిని కో-చైర్మన్‌గా, బాలమణిని సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని సందడిగా, ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యుడు నాగేంద్ర మాట్లాడుతూ ప్రతి ఏడాది నెహ్రూ జయంతిని జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటూ చిన్నారుల హక్కులు, వారి అభివృద్ధిని గుర్తు చేసుకుంటామని అన్నారు. నెహ్రూ చిన్నారులను ఎంతో ప్రేమించేవారని, గులాబీలు అంటే అతనికి ఇష్టమని, అందుకే ఆయనను ప్రేమగా చాచా అని పిలుస్తారని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యాలు, పాటలు, వినోదాత్మక ప్రదర్శనలు చూసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ సభ్యులు నాగేంద్ర, రంగ, ఇలాహీతో పాటు ఉపాధ్యాయులు శశినేత్ర, రాజశేఖర్, పరమేశ్వర్, జ్ఞానేశ్వరి, కృష్ణవేణి, రూప, సుమాంజలి, అమరావతి, కుమారి, రాణి, అరుణ, ఇమాంబీ, శ్రీదేవి, మమత, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ)
కార్తీకమాస శుక్రవారం వేళ యాడికి మండల కేంద్రములోని సంత మార్కెట్ ప్రాంతంలో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు శోభాయమానంగా నిర్వహించబడ్డాయి. శ్రీ చౌడేశ్వరి దేవికి ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాది పూజలు అర్చనలు నిర్వహించారు. కార్తీకమాస శుక్రవారాల్లో చౌడేశ్వరి అమ్మవారి దర్శనం వల్ల శాంతి, ఐశ్వర్యం, కుటుంబ సౌభాగ్యం లభిస్తాయని భక్తులు విశ్వసిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారికి ఇష్టమైన భక్తి పాటలతో భక్తులు నృత్యం చేస్తూ, అమ్మవారి ఖడ్గ పద్యాలతో అమ్మవారిని ప్రార్థించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మరియు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండా దేవేంద్ర తదితరులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

## ఆదోని భాష్యం -2 పాఠశాలలో బాలల దినోత్సవం



ఆదోని, నవంబర్ 14 (అనంత ప్రభ)
కర్నూలు జిల్లా నవంబర్ 15 బాలల దినోత్సవం జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని మేడం పిల్లలను ఉద్దేశించి కొన్ని విషయాలు ముచ్చటించారు అవి బాగా తినడం, నిద్రపోవడం,చదువుకోవడం మరియు ఆడుకోవడం చెప్పారు. మరియు ప్రైసెస్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది .ఇందులో భాగంగా ప్రిన్సిపల్ రవి ప్రకాష్ గారు కూడా బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు వైస్ ప్రిన్సిపల్ అంజి హెచ్ఎం మహేశ్వరి,ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## సేతు పాఠశాల నందు బాలల దినోత్సవం



అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ)
సేతు ఎం.బి.ఎన్. స్కూల్ నందుఈరోజు బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతినిఘనంగా పురస్కరించుకొని అట్టహాసంగా జరుపుకున్నారు . పిల్లలు ఆటపాటలతో మరియు నృత్య కళా ప్రదర్శన చక్కగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పవన్ కుమార్ ,మరియు ప్రధానోపాధ్యాయులు ఎచ్. సి.దుర్గన్న మరియు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పిల్లలను అభినందిస్తూ బహుమతులు ఇవ్వడం జరిగింది

## విజన్ విద్యా సంస్థల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు






యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని విజన్ విద్యా సంస్థల్లో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి గురువులు, విద్యార్థులు కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ నెహ్రూ గారు మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్య సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి ప్రధానమంత్రిగా కొత్త భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన నెహ్రూ గారు పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో పురోగతికి పునాది వేశారని పేర్కొన్నారు. యుద్ధ సమయాల్లో ఆయన చూపిన దూరదృష్టి దేశాన్ని సరికొత్త దారిలో నడిపిందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని లక్ష్యంగా పెట్టుకున్న నెహ్రూ గారి ఆలోచనలను విద్యార్థులు ఆచరణలో పెట్టాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సేవను అందించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరిస్తూ విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ జ్ఞాపికలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో విజన్ విద్యా సంస్థల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## తూట్రాలపల్లి గ్రామములో స్వామిత్వ గ్రామ సభ





యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ)
యాడికి మండలంలోని తూట్రాలపల్లి గ్రామపంచాయతీలో స్వామిత్వ గ్రామ సభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరరాజు, పంచాయతి కార్యదర్శి సాయి అరుణ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ సభ అనంతరం ఎంపీడీవో వీరరాజు స్వయంగా ఎంపీపీ స్కూల్‌ను సందర్శించి, అక్కడి మిడ్ డే మీల్స్ వడ్డన, నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. పిల్లలతో మాట్లాడుతూ వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు

## గంగవరం ఫ్యామిలీ ఆధ్వర్యంలో కొత్తరాయుని స్వామికి ప్రత్యేక పూజలు, వనభోజనాలు



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ)
కార్తీకమాసం మూడవ శుక్రవారం సందర్భంగా యాడికి మండల పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటరమణ స్వామి ( కొత్త రాయుడు స్వామి) దేవస్థానంలో వనభోజనాలు భక్తి పర్వదినంగా ఆదిత్య గ్రూప్ గంగవరం ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన ఈ కార్యక్రమాల్లో పంచామృతాభిషేకం, గోపూజ, లక్షదీపాలంకరణతో భక్తి పాటలు, భజన కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సేవల అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ప్రత్యేకంగా వనభోజనాలను ఏర్పాటు చేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఆటలు, పోటీలు మరియు భక్తి గీతాల కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలన్నీ పండితుడు హరి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కొత్త రాయుడు స్వామి గుడి వద్ద ధ్వజస్తంభం శిథిలమైనందున దానిని పునర్నిర్మించడానికి దాదాపు 7 లక్షల రూపాయలు అవసరమవుతాయని గుడి పెద్దలు, భక్తులతో సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు.
అలాగే దేవస్థానం పరిసరాల్లో నివసిస్తూ స్వామివారికి సేవలు అందిస్తున్న పనివారిని సన్మానించి, వారికి ఆర్థిక సహాయం, వస్త్రాలను గుడి పెద్దలు అందజేశారు. భక్తి, సేవ, సమ్మిళితంగా సాగిన ఈ కార్యక్రమం భక్తుల హృదయాలను అలరించింది

## కార్తీక దీపోత్సవ ఆహ్వానంలి




గుడిబండ , నవంబర్ 14 (అనంత ప్రభ)
కుంభరనాగేపల్లి గ్రామము నందు వెలసిన శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి సన్నిధి యందు నవంబరు 15 వ తేదీ శనివారం
సాయంత్రం కార్తీక దీపోత్సవలి కార్యక్రమాన్ని జరపడానికి నిర్ణయించబడినది. ఈ కార్యక్రమానికి భక్తాదులు, గ్రామ ప్రజలు అందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నాము.

కార్యక్రమం వివరాలు:
ఉదయం 10 గంటలకు పంచామృత అభిషేకం
సాయంత్రం 4:00 గంటలకు రంగోలి మరియు దీపాల అలంకరణ పోటి ప్రారంభం.
సాయంత్రం 6:00 గంటలకు అమ్మవారికి అలంకారం, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ
సాయంత్రం 7:00 గంటల తర్వాత అన్న ప్రసాద వితరణ

ముఖ్య గమనిక: ఈ సంవత్సరం రెండుసార్లు హారతి ఉత్సవం జరిగినందువల్ల, మూడుసార్లు ఒకే సంవత్సరంలో హారతులు జరపకూడదని అర్చకుల సలహా మేరకు హారతి ఉత్సవం జరపడం లేదు. బదులుగా ట్రస్ట్ సభ్యులు, ఆలయ ఆవరణంలో రంగోలి మరియు దీపాలంకరణ పోటి నిర్వహించాలని నిర్ణయించారు. పూర్తి వివరాలు కాసేపట్లో తెలియజేయబడతాయి.
ఇట్లులిగ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మరియు శ్రీ లక్ష్మీదేవి దేవస్థానం చారిటబుల్ ట్రస్టు సభ్యులు

## అభివృద్ధి బాటలో అమరావతి నగర్.. కౌన్సిలర్ లలితమ్మ.



ఆదోని, నవంబర్ 14 (అనంత ప్రభ)
ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ అమరావతి నగర్ కాలనీలో రోడ్లు డ్రైనేజీలు వేసి వార్డును అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని ఆ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అన్నారు.ఈరోజు న్యూ అమరావతి నగర్ కాలనీలో 11లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 42 వార్డులు మరియు నియోజకవర్గ గ్రామీణ ప్రాంతాలను రోడ్లు డ్రైనేజీలు మరియు త్రాగునీరు అందించమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకి సాగుతున్నామని గత జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పుల ఊబిలో నుండి ఇప్పుడిప్పుడే బయటపడి రాష్ట్ర అభివృద్ధి వైపు నడుస్తోందని కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు తో మాట్లాడుకుని ఆదోని నియోజకవర్గానికి సాధ్యమైనంత ఎక్కువ నిధులు తెచ్చుకుని అభివృద్ధి చేసుకుందామని అంతవరకు ఆదోని లో వైసిపి నాయకులు చెప్పే అబద్ధాలను, తప్పుడు ప్రచారాను నమ్మవద్దని పిలుపునిచ్చారు.కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ మేము కౌన్సిలర్ గా గెలిచిన తరువాత నిరంతరం ప్రజల్లో వేము ఉంటే తన ఉనికిని కోల్పోతాననే భయంతో ఎర్రిస్వామి అనే వ్యక్తి కుతంత్రాలవల్ల మా వార్డు ప్రజలకు దూరంగా ఉండవలసి వచ్చిందని అందుకే వేము కౌన్సిలర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం కొంత ఆలస్యం అయ్యిందని ,, ఇప్పటినుండి ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి సహాయసహకారాలతో అమరావతి నగర్ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, మున్సిపల్ కమిషనర్ నజీర్ అహ్మద్ ,డిఇ రామమూర్తి, ఏఈ భువన చంద్రారెడ్డి,బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం, నూర్జహాన్, అశోక్, మరియు పెద్ద ఎత్తున కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నెహ్రూ సేవలకు గుర్తుగా శ్రీసంగమేశ్వర పాఠశాలలో బాలల దినోత్సవం




కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు శుక్రవారం రోజున చాచా నెహ్రూ చేసిన సేవలను స్మరించుకుంటూ పాఠశాల కర్రేస్పాండెంట్ లోకనాథ్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రిన్సిపల్ చిన్నపిల్లలతో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిన్నపిల్లల హక్కులు, వారి అభివృద్ధి, విద్య, సమానత్వం, రక్షణ వంటి విషయాల్లో పిల్లలకు అవగాహన కల్పించారు. అలాగే పిల్లలు ఆనందంగా , చదువు పై దృష్టి సాధించాలా సమాజంలో మంచి విలువలు తో కూడిన విద్యను, సృజనాత్మకత ను అలవరచుకొనే లాగా నేటి బాలురే భవిష్యత్తుకు సమాజానికి నాందిలా గా పిల్లలకు సందేశాలను ఇవ్వడం జరిగింది.

## కమ్మూరు లో ఎం.జి ఎన్ఆర్జిఎస్ పనులను తనిఖీ చేసిన ఏపీవో పోలేరయ్య



కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామపంచాయతీలో శుక్రవారం రోజున ఏపీఓ పోలేరయ్య, స్థానిక సర్పంచ్ చిన్న రంగారెడ్డి ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద అరవకూరు నుండి కమ్మూరు వరకు గల ఫీడర్ ఛానల్ పనులను తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ రంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ మహేష్, తదితరులు పాల్గొన్నారు

## సిటీఎల్ఓ లక్ష్మీ నాయక్ డిపిఎం ఆదేశాల మేరకు సి ఆర్ పి ల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం సందర్శన




రాప్తాడు, నవంబర్ 14 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలం కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం రోజున సిటీ మరియు ఎల్ వో, శ్రీ లక్ష్మ నాయక్ డిపిఎం ఆదేశాల మేరకు.మరియు ఈవిసి టి .విజయ్ కుమార్ అధ్యక్షతన నేషనల్. రూరల్. ఆర్గనైజేషన్ శిక్షణలో భాగంగా 10.రాష్టాలు పని చేయబోయే 50 మంది సిఆర్పిఎస్ లకు 8 రోజులు శిక్షణ లో భాగంగా రాప్తాడు మండలం క్రిష్ణ పురం గ్రామం లో సిటీఎల్ఓ శ్రీ లక్ష్మ నాయక్ ఆధ్వర్యంలో రైతులు పి. వెంకటరాముడు. మరియు పి .వెంకట నాయుడు , పిఎండిఎస్ ఫిల్డ్ విజిట్ మరియు ఇన్పుట్స్ ప్రిపరేషన్ బీజామృతం,ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, సిడ్స్ పెలెటేషన్, డెమో చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్ పి ఏం యు నుండి ఎన్ఆర్ఓ హెడ్స్ శ్రీ కృష్ణ రావ్, ఎం. హ్యూమయున్ నాగ ప్రమీల, మొహాద్ ముస్తఫా, యశ్వంత్ రెడ్డి,మరియు జి.కల్పన మరియు చీటీఐవో ఆఫీస్ నుండి సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ నవీన్, పీఎం నరేంద్ర హాజరు కావడం జరిగింది . రాప్తాడు మండలం ఎఫ్ఎమ్టి వై. దేవి, ఎన్ ఎఫ్ ఐ లు ఐ సి ఆర్ పిలు మరియు రాప్తాడు మండలం రైతులు ఐ సి ఆర్ పి మరియు మహిళ రైతులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఏపీ డి విజయ్ కుమార్




కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ)
ఉరవకొండ క్లస్టర్ ఏపీడి విజయ్ కుమార్ కూడేరు మండలం ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమీక్షలో భాగంగా ఉపాధి కూలీలందరికీ ఈ-కేవైసీ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని, ఫారం పాండు, సోక్ పిట్స్ %ఒ% కంపోస్ట్ పిట్స్ మరియు హౌసింగ్ 90 రోజులకు సంబంధించి బ్యాలెన్స్ పని దినాలు పూర్తిచేయాలని మిగిలిన అంశాలలో కూడా ప్రోగ్రెస్ కనబరచాలని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీ పోలేరయ్య , ఈసి శ్రీ రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న 30 వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున



తాడిపత్రి, నవంబర్ 14 (అనంత ప్రభ)
ఈరోజు తాడిపత్రి పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా 30 వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున. 30 వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున. బాలలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు మెలగాలని చదువుతోపాటు సంస్కారం కూడా అలవర్చుకోవాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించడం జరిగింది.

## తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీ మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక అర్చన కార్యక్రమం



ఆత్మకూరు, నవంబర్ 14 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం వైయస్సార్సీపి సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ఓబి టైలర్ వెంకటేశులు ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ మారెమ్మ దేవాలయం నందు శుక్రవారం రోజున తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి పేరు మీదగా అర్చన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో .,,ఓబీ టైలర్. వెంకటేష్, దొడగట్టు శ్రీరాములు,శాగం. దామోదర్ రెడ్డి, యు. సి. అంజి,, టీ.జీ.మురళి, ఈడిగ. గంగాధర్, బందూకు. ఎర్రిస్వామి,సుబ్బర. రాము,తదితర వైస్సార్సీపీ కార్యకర్తలు, పాల్గొన్నారు

## ఓబులరాజు ఏ తప్పూ చేయలేదు కావాలనే నిందలు వేస్తున్నారు.



అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ)
అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయితీలో కొంతమంది దళిత సంఘాల నాయకులుఆధ్వర్యంలో పట్టణంలోనిరుపేద కుటుంబాలు ఇంటి స్థలము లేని వారు బాడుగకు నివాసం ఉంటూ సొంత ఇంటి కొరకు ఉప్పరపల్లిలోని ఒక సర్వే నంబర్లో ఇంటి స్థలాల కొరకు డేరాలు వేసుకొనిజీవనం సాగిస్తూ ఉన్నామని, అందులోకి కొందరు నాయకులు దౌర్జన్యంగా వచ్చి మాకు 20 దాకా ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ మా నాయకుడు ఓబులరాజు ఒప్పుకోలేదని దానికి వారు ఓబులరాజు మీద లేనిపోని అభాండాలు వేస్తూ, పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఓబులరాజు మీదతప్పుడు ఆరోపణలు చెయ్యడం ఎంత వరకు సమంజసం అని అక్కడి స్థానిక మహిళలు తెలియజేసారు.

అలాగే ఓబులరాజుకు వారి ద్వారా ప్రాణహాని ఉందని, ఓబులరాజుకు ఏదైనా అయితే ఇక్కడున్న ప్రజలు అందరూ ఎక్కడికైనా వస్తామని ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు పత్రిక. ముకంగా అక్కడ నివాసం ఉన్ననిరుపేద మహిళలు తెలియజేసారు. జరిగిన విషయాల పైన ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని కోరారు.

## చలో ఢిల్లీ నవంబర్. 17న. దాస్ మాదిగ

అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ)
హలో మార్పస్,యమ్. ఆర్. పి. ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్య వాదులారా...! ఛలో ఢిల్లీ నవంబర్ 17 న.

భారతదేశ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గారైన గౌ.జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గారిపై 6/10/25 న సుప్రీంకోర్టు లో రాకేష్ కిషోర్ ఖజురహెూ విష్ణుమూర్తి విగ్రహ స్థాపన విషయంలో సిజెఐ గారిని ప్రశ్నించినప్పుడు ఇది తమ పరిధి కాదని పురావస్తు సాగదని చెప్పినందున బుద్ధిహీనుడిగా సీజేఐ గారిపై బూటు విసిరి దళితులపై అక్కసు వెళ్లగక్కి తన అసూయను బయట పెట్టాడు.

దేశ అత్యున్నత వ్యవస్థ సర్వోన్నత దేశ అత్యున్నత న్యాయస్థాన అధిపతి అయిన జస్టిస్ బి జస్టిస్ బి ఆర్ గవాయి గారు సీజేఐగా దళిత సామాజిక వర్గానికి చెందిన వాడని అవమానకరంగా అవమానకరంగా మాట్లాడి అవమాని అమానుషంగా కొన్ని దుష్టశక్తుల పన్నాగామని అర్థమవుతుంది.

గౌ. పద్మశ్రీ మందకృష్ణ గారు దీనిని గమనించి పూర్తిగా ఆవలోకనం చేసుకొని అన్ని వర్గాలను దక్షిణ భారత దేశంలోనూ, ఉత్తర భారత దేశంలోనూ నిరంతర, నిర్విరామ పోరాటం ద్వారా ప్రచారం నిర్వహిస్తూ.... ఢిల్లీలో మానవ హక్కుల కమిషన్ సుమోటా కేసుగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అదేవిధంగా బూటు విసిరి దాడి చేసి అవమానించిన రాకేష్ కిషోర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ చేయబోయే ధర్నా లో వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని, ఆయన పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలిరావాలని ఉద్యమ నమస్సులతో పిలుపునిస్తున్నాం...
యమ్. ఆర్. పి. ఎస్ దాస్తెలిపారు.

## రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్షణ శిక్షణ కార్యక్రమం



మడకశిర, నవంబర్ 14 (అనంత ప్రభ)
రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్షణ శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించడం జరిగింది ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ బాలికల రక్షణార్థం సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ ప్రారంభించింది అందులో భాగంగా సత్య సాయి జిల్లా మడకశిర మండలంలో .బాలికలకు యుద్ధకళ పట్ల అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్క బాలిక ఆపద సమయంలో తమను తాము ఎలా రక్షించుకోవాలో తెలియజేస్తూ భవిష్యత్తులో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదిరిస్తూ తమను తాము ఎలా కాపాడుకోవాలో అందులోని టెక్నిక్స్ ని ఎలా ఉపయోగించా లో అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఈ సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం అద్భుతంగా ఉపయోగపడుతుంది. యుద్ధకళలలో నిష్ణాతులైన మాస్టర్లను నియమించి ఒక మంచి ప్రోగ్రామ్ ను గవర్నమెంట్ ప్రోత్సహిస్తుంది మడకశిర కరాటే మాస్టర్లు సీనియర్ మాస్టర్ రాధాకృష్ణ. . ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా ఆరంభమైంది

## హరీష్ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి



గుడిబండ, నవంబర్ 14 (అనంత ప్రభ)
అమరాపురంమండలం గోడనకుంట గ్రామానికి చెందిన హరీష్ గారి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న అమరాపురం సర్పంచ్ వాగేష్ గారు మడకశిర బార్ అసోసియేట్ అధ్యక్షులు అశ్వత్ నారాయణ గారు గుడిబండ జడ్పిటిసి భూతరాజు గారు సీనియర్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అలుకూరు నాగన్న గారు వాళ్ళ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి పరిచినారు









## ఈ 5 పాటిస్తే బరువు తగ్గడం ఖాయం..

బరువు తగ్గాలనకుకోవడం ఈజీనే. కానీ, బరువ పెరగకుండా ఫుడ్ క్రేవింగ్స్‌ని కంట్రోల్ చేసుకోవడం కష్టం. దీనికోసం కొన్ని పాటించాలి. అవేంటి.. వాటిని వాడడం వల్ల కలిగే లాబాలు ఏంటి.. దీంతో బరువు తగ్గుతారా తెలుసుకోండి.

### బెస్ట్ ప్లాన్..

బరువు తగ్గడానికి ముందుగా ఏం తినాలి.. ఏం తినకూడదు. ఏ వర్కౌట్స్ చేయాలి. ఎలా చేయాలి. అనేది ఆలోచించాలి. ఆ విధంగానే బరువు తగ్గాలి. వీటిలో మీరు ఎంత బరువు తగ్గాలనుకుంటున్నారనేది నిర్ణయించుకోవాలి. ఆ విధంగానే దానికి కట్టుబడి ఉండాలి.

### హెల్దీ డైట్..

అదే విధంగా, మంచి హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ బదులు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. తృణధాన్యాలు తీసుకోవాలి. చికెన్ చేపలు, బీన్స్, శనగల వంటివి తీసుకోవాలి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

### ఇష్టమైన వర్కౌట్..

మీరు వర్కౌట్ కూడా ఎంచుకోవచ్చు. ఇవన్నీ ఎనర్జిటిక్‌గా ఉండాలి. మీకు వీలున్న టైమ్‌లో నచ్చిన ఎక్సర్‌సైజ్ చేయొచ్చు. అందులో డ్యాన్స్‌లు కూడా ఉండొచ్చు. ఏవైన సరే మీకిష్టమైన వర్కౌట్స్ చేయొచ్చు. ఇందులో మీరు ప్రయోగాలు కూడా చేయొచ్చు.

### మంచి పార్టనర్..

మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు మీ చుట్టూ ఉన్న పరిస్థితులు వాటికి బ్రేక్ చేస్తాయి. అందులో ఫ్రెండ్స్‌తో బయటికి వెళ్ళడం లాంటివి కూడా ఉన్నాయి. అలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే.. మీరు మీలానే బరువు తగ్గాలనుకునేవారితో ఉంటే బరువు తగ్గడం ఈజీ అవుతుంది.

### మంచి నిద్ర

హెల్దీగా బరువు తగ్గడానికి మంచి మార్గాలు కూడా ఉన్నాయి. ఇందుకోసం ఒత్తిడిని దూరం చేసి కంటి నిండా నిద్ర ఉండేలా చూసుకోండి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.








# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com